నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

# నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY




సంపుటి : 13 సంచిక : 127 రంగారెడ్డి | శనివారం 05 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | 04-09-2026 | September | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00

Circulated To:Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy-Siddipet-Medchal-Jagityal-Vemulawada

# మోసపూరిత హామీలను ప్రజలు క్షమించరు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం
- బెల్లంపల్లిలో బీఆర్ఎస్ వంటావార్పుతో నిరసన
- రేవంత్ సర్కారు దిగే వరకు ప్రజా పోరాటం



నిర్భయవార్త ప్రతినిధి : ఉమ్మడి ఆదిలాబాద్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇక క్షమించే పరిస్థితిలో లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గద్దె దిగే వరకు ప్రజా పోరాటం కొనసాగు తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని గొల్లగూడెంలో బీఆర్ఎస్ నిర్వహించిన వంటావార్పు నిరసనలో ఆయన పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

## రూ.4 వేల పింఛన్ ఏదీ?

వృద్ధులకు నెలకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైందని హరీశ్‌రావు ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఇంతకాలం గడిచినా హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దగా చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏడాది సుమారు రెండు లక్షల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 80 వేల చెక్కులు మాత్రమే ఇచ్చిందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హరీశ్‌రావు హెచ్చరించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి.. కాంగ్రెస్‌లో అత్యంత హాట్ టాపిక్

ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో మంత్రి పదవిపై భారీ ఆశలున్నాయి. ప్రభుత్వ ఏర్పాటులో అవకాశం రాకపోయిన వారు, సామాజిక సమీకరణాల పేరుతో తమకు న్యాయం జరగలేదని భావిస్తున్న నేతలు, ఇటీవల పార్టీలో చేరిన సీనియర్లు.. ఇలా దాదాపు రెండు డజన్లకు పైగా నాయకులు మంత్రి పదవి కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి సమయంలో కేబినెట్ విస్తరణ చేపడితే...

- ఒకరికి అవకాశం వస్తే మరో ముగ్గురు అసంతృప్తి చెందే పరిస్థితి.
- ప్రాంతీయ సమతుల్యతపై కొత్త వివాదాలు.
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా కోటాలపై కొత్త డిమాండ్లు.
- పాత మంత్రుల శాఖల మార్పులపై అంతర్గత అసహనం.

**ఈ పరిస్థితుల్లో ఎన్నికల ముందు అవసరం లేని రాజకీయ తలనొప్పి తెచ్చుకోవద్దన్న అభిప్రాయమే ఢిల్లీలో బలంగా వ్యక్తమవుతోందని తెలుస్తోంది.**



## నవంబర్‌లోనే అసలు కసరత్తు?

విశ్వసనీయ సమాచారం ప్రకారం నవంబర్‌లో ప్రభుత్వం మూడేళ్లు పూర్తి చేసుకునే సమయంలో ఒకేసారి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాయి. అందులో.. కేబినెట్ విస్తరణ, కొందరు మంత్రుల పనితీరు సమీక్ష, శాఖల మార్పులు, కొత్త మంత్రుల నియామకం, నామినేటెడ్ పోస్టుల భర్తీ, కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల పంపిణీ.. వంటి అంశాలను ప్యాకేజీగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే.. ఈసారి మంత్రి పదవులు కేవలం సీనియారిటీ ఆధారంగా కాకుండా ''పర్ఫార్మెన్స్ + పొలిటికల్ యుటిలిటీ''ఫార్ములాతో ఖరారు చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అంటే.. స్థానిక ఎన్నికల్లో పార్టీకి మెరుగైన ఫలితాలు తీసుకొచ్చిన నేతలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. యువ ఓటర్లను ప్రభావితం చేసే నాయకులకు అవకాశం కల్పించనున్నారు. అంతేకాకుండా.. మహిళలకు అధిక ప్రాతినిధ్యం, బీసీలకు మరిన్ని స్థానాలు, సామాజిక సమతుల్యతకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.

## కొండా సురేఖ తీరుతోనే చర్యలు: మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్ : నిర్భయవార్త ప్రతినిధి :మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన కొండా సురేఖ కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని చెప్పినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో కొనసాగితే తప్పకుండా అవకాశం ఇస్తామన్నారు. ఆమె నిన్న ఆవేశం, ఆవేదనతో మాట్లాడారన్నారు. ఇకపై అలా మాట్లాడకూడదని సూచిస్తున్నట్లు తెలిపారు. బాహాటంగా, ఇష్టారాజ్యంగా మాట్లాడితే కాంగ్రెస్ ఒప్పుకోదన్నారు. సురేఖ తీరు ఆక్షేపణీయంగా ఉండడంతోనే చర్యలు తీసుకున్నారని అని వెల్లడించారు.

## త్వరలోనే బిగ్ అప్‌డేట్..సోషల్ మీడియాలో కొండా సురేఖ పోస్టు



హైదరాబాద్ : నిర్భయవార్త ప్రతినిధి :మాజీ మంత్రి కొండా సురేఖ సోషల్ మీడియాలో చేసిన తాజా పోస్టు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. "వెయిట్ ఈజ్ ఆల్మోస్ట్ ఓవర్" అంటూ త్వరలోనే బిగ్ అప్‌డేట్ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టుతో ఆమె ఏ అంశంపై కీలక ప్రకటన చేయబోతున్నారనే దానిపై చర్చ మొదలైంది. ఇదే సమయంలో వరంగల్‌లో అనుచరులతో కొండా సురేఖ సమావేశం కానున్నట్లు సమాచారం.

# మెలోనీ రికార్డు

**ఇటలీ రాజకీయాల్లో కొత్త చరిత్ర**

- అత్యధిక కాలం పదవిలో కొనసాగిన లీడర్
- మెలోనీ నాయకత్వంలో ఇటలీలో రాజకీయ స్థిరత్వం
- ప్రశంసలు కురిపించిన ప్రధాని నరేంద్ర మోదీ



నిర్భయవార్త ప్రతినిధి : ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ మరో చారిత్రక ఘట్టాన్ని నమోదు చేశారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అత్యధిక కాలం నిరంతరంగా పదవిలో కొనసాగిన ప్రధానమంత్రిగా ఆమె రికార్డు సృష్టించారు. 2022 అక్టోబర్‌లో బాధ్యతలు చేపట్టిన మెలోనీ, గతంలో ఈ రికార్డు కలిగిన నాయకుడి పదవీకాలాన్ని అధిగమించి యుద్ధానంతర ఇటలీ చరిత్రలో అత్యంత ఎక్కువకాలం పదవిలో కొనసాగుతున్న ప్రధానమంత్రిగా నిలిచారు. మెలోనీ నాయకత్వంలో ఇటలీలో రాజకీయ స్థిరత్వం పెరగడంతో పాటు, ఆమె ప్రభుత్వానికి ప్రజల్లో గణనీయమైన మద్దతు లభిస్తున్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. వలసలు, ఆర్థిక సంస్కరణలు, యూరోపియన్ యూనియన్‌తో సంబంధాలు, అంతర్జాతీయ దౌత్యంపై ఆమె తీసుకున్న నిర్ణయాలు ఇటలీ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టాయని భావిస్తున్నారు.

### స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్..

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ జార్జియా మెలోనీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇటలీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ చారిత్రక రికార్డు సాధించినందుకు అభినందనలు తెలిపారు. భారత్-ఇటలీ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆమె నాయకత్వంలో కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఇద్దరు నాయకుల మధ్య గత కొంతకాలంగా సన్నిహిత దౌత్య సంబంధాలు కొనసాగుతున్నాయి. ఇటీవల ఇరు దేశాలు తమ ద్వైపాక్షిక సంబంధాలను స్పెషల్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ స్థాయికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. భారత్ -ఇటలీ మధ్య వాణిజ్యం, రక్షణ, సాంకేతికత, కృత్రిమ మేధ (AI), అంతరిక్షం, శక్తి రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

# సమ్మక్క సాగర్‌కు.. ఎన్ఓసీ ఇవ్వాలి

- ముంపు భూములు, ఇళ్లకు పూర్తి పరిహారం చెల్లిస్తాం
- ఛత్తీసగఢ్ సీఎం విష్ణుదేవ్ సాయితో మంత్రి ఉత్తమ్ భేటీ
- అనుమతులిస్తే రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం



సమ్మక్క–సారక్క బ్యారేజీగా పిలిచే సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీసగఢ్ ప్రభుత్వం వీలైనంత త్వరగా ఎన్ఓసీ జారీ చేయాలని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఛత్తీసగఢ్ సీఎం విష్ణుదేవ్ సాయితో న్యూఢిల్లీలో జరిగిన భేటీలో ప్రాజెక్టు అంతర్రాష్ట్ర అంశాలు, బ్యాక్‌వాటర్ ప్రభావం, ముంపు ప్రాంతాలు, పరిహారం, పెండింగ్ ఎన్ఓసీపై చర్చించారు. ప్రాజెక్టు వల్ల ఛత్తీసగఢ్‌లో ముంపునకు గురయ్యే భూములు, ఇళ్లు, ఇతర ఆస్తులకు పూర్తి నష్టపరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉత్తమ్ తెలిపారు. అవసరమైతే పరిహార నిధులను ముందుగానే జమ చేస్తామని స్పష్టం చేశారు.
- ఉమ్మడి వరంగల్,



### 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద గోదావరిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీ 1,143 మీటర్ల పొడవు, 59 రేడియల్ గేట్లతో ఉంది. ఎఫ్ఆర్ఎల్ +83 మీటర్ల వద్ద 6.94 టీఎంసీల నీటిని నిల్వ చేసేలా దీనిని రూపొందించారు. గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించడం ప్రాజెక్టు లక్ష్యం. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో దశ పరిధిలోని 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం ప్రధాన ఉద్దేశం. అదనంగా రామప్ప-పాకాల అనుసంధాన కాలువ ద్వారా మరో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. మార్గమధ్య గ్రామాల తాగునీటి అవసరాలను తీర్చడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో ఒకటని మంత్రి తెలిపారు.

### ఎన్ఓసీతో మిగిలిన అనుమతులకు మార్గం

కంతనపల్లి సుజల ప్రవంతి పథకానికి 2009లో అనుమతి లభించగా.. తెలంగాణ ఏర్పడిన తర్వాత రీఇంజినీరింగ్‌లో భాగంగా బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు. 2017లో పరిపాలనా అనుమతులు, 2020లో పర్యావరణ అనుమతి లభించాయి. 2020లో ప్రాజెక్టుకు సమ్మక్క సాగర్‌గా నామకరణం చేశారు. 2024 డిసెంబరులో సవరించిన పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయి. పలు సాంకేతిక అనుమతులు వచ్చినప్పటికీ ఛత్తీసగఢ్ ఎన్ఓసీ పెండింగ్‌లో ఉండటంతో అంతర్రాష్ట్ర అంశాల పరిశీలన పూర్తికాలేదు. దీంతో ఎన్ఓసీ కీలకంగా మారింది.

### బ్యాక్‌వాటర్ అధ్యయనానికి రూ.9.88 కోట్లు

ఛత్తీసగఢ్‌లో బ్యారేజీ వల్ల ఏర్పడే బ్యాక్‌వాటర్ ప్రభావంపై అధ్యయనానికి తెలంగాణ ప్రభుత్వం రూ.9.883 కోట్లు చెల్లించింది. డీజీపీఎస్ సర్వేలు పూర్తికాగా.. లైడార్, డ్రోన్ సర్వేలతోపాటు క్షేత్రస్థాయి సమాచార సేకరణ కొనసాగుతోంది. అధ్యయనాల ఆధారంగా ముంపు ప్రాంతాలు, భూములు, ఇళ్లు, ఇతర ఆస్తులను గుర్తించి పరిహారం చెల్లించనున్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుతూ సమస్యను పరిష్కరించుకోవాలని ఛత్తీసగఢ్ ప్రభుత్వాన్ని కోరామని ఉత్తమ్ తెలిపారు. ముంపు బాధితులకు న్యాయం చేస్తూనే 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించి, మరో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

నిర్భయవార్త

సంపాదకీయం

శనివారం 05 సెప్టెంబర్ 2026

## ఆంధ్రావనికి పచ్చదనాన్ని అద్దుతున్నారు!

మానవ మనుగడకు మూలాధారం ప్రకృతే అన్న మౌలిక వాస్తవాన్ని విస్మరించి ఆధునిక మానవుడు పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్నాడు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో ఎటువంటి వాతావరణ పరిస్థితులు ఎదుర్కొంటున్నామో మనం చూస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో నిర్దిష్టమైన ప్రకృతి నియమాల్ని పాటించడం, పటిష్ఠ చట్టాల్ని రూపొందించడం అత్యవసరం. కూటమి ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించి వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు తోడు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా అడుగులు వేస్తోంది.దీనిలో భాగంగానే రాజధాని అమరావతిలో దాదాపు 51శాతం భూమి గ్రీన్ ఢ బ్లూ జోన్ కోసం కేటాయించారు. ఇది ప్రపంచంలో ఏ రాజధానిలోనూ లేనంత ఎక్కువ. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే రెండు లక్షల మొక్కలు నాటారు. 200 ఎకరాల్లో సఫారీ పార్కు, జింకల అభయారణ్యం ప్లాన్ చేస్తున్నారు. రోడ్ల మధ్యలో మామిడి, వేప, రావి, మర్రి లాంటి 25 రకాల చెట్లు పెంచే ప్రణాళిక చేస్తున్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన సెక్రెటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ భవనాలన్నీ గ్రీన్ బిల్డింగ్స్. ప్రతి భవనంపైనా సోలార్ ప్యానెల్స్, వర్షపు నీటి సేకరణ, పైకప్పుపై గార్డెన్ లాంటి ఏర్పాటు చేశారు. హైకోర్టు భవనం చుట్టూ 50 ఎకరాల పార్క్ నిర్మించారు. అమరావతి అంటే కేవలం సిమెంట్ భవనాలు కాదు, అది మనిషి ప్రకృతితో కలిసి జీవించే రాజధాని అన్నట్టుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దుతున్నారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 50శాతం మేర గ్రీన్ కవర్ సాధించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఏపీ-- గ్రీన్ కమిటీని ఏర్పాటు చేసి ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా కొణిదెల నాగబాబును నియమించింది. అటవీ విస్తీర్ణం పెంపు, పర్యావరణ పరిరక్షణ, హరితాంధ్ర వంటి కార్యక్రమాలు ఈ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతాయి. మరోవైపు ప్రకృతి విపత్తుల నుంచి తీరాన్ని రక్షించడం, వాటి వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలోని అటవీశాఖ గ్రేట్ గ్రీన్‌వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలోని మొత్తం తీర ప్రాంతం పొడవునా 5 కి.మీ వెడల్పుతో పర్యావరణ కారిడార్ ఏర్పాటు చేయనుంది. తీరానికి జీవ రక్షణ కవచంగా దీన్ని తీర్చిదిద్దనుంది. మొత్తం మూడు జోన్లతో గ్రేట్ గ్రీన్‌వాల్‌ను ఏర్పాటు చేయనుంది. విపత్తులు, తుపానులు, సునామీల నుంచి రక్షణ, పెనుగాలుల వేగాన్ని నియంత్రించేందుకు, సముద్ర మట్టాల పెరుగుదల, తీరప్రాంత కోతను అడ్డుకునేందుకు ఈ గ్రేట్ గ్రీన్‌వాల్ ఉపయోగపడుతుంది. దీంతో రాష్ట్రంలోని తీర ప్రాంతాలు హరిత వనాలుగా మారనున్నాయి. తుపాన్ల సమయంలో అలల ఉధృతికి, తీరంలోని ఇసుక కోతలకు గురికాకుండా మడ చెట్ల వేర్లు బలమైన వలలుగా పనిచేస్తుంటాయి. రెండు దశాబ్దాల క్రితం రాష్ట్రంలో 54వేల హెక్టార్ల మడ అడవులు విస్తరించి ఉండేవి. ఇప్పుడు వాటిలో చాలావరకు నాశనమైపోయాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024--25లో 740 హెక్టార్లు, 2025--26లో 1,930 హెక్టార్ల మేర మడ అడవుల విస్తరణ చేపట్టింది. నవంబర్, డిసెంబర్ నెలల్లో 305 హెక్టార్లలో మడ అడవుల పునరుద్ధరణ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. మన రాష్ట్రంలో అపారమైన సంపదకు నిలయమైన సముద్ర తీరప్రాంతం ఏటా దాదాపు 10కి.మీ చొప్పున కోతకు గురవుతున్నట్లు అంచనా. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసే పరిణామమిది. దీనివల్ల భూగర్భ జలాలు సముద్ర ఉప్పునీటితో కలుషితమవుతాయి. తీరప్రాంత కోత, అక్కడ సంభవించే వరదల వల్ల భారతదేశం ఏటా 500 కోట్ల డాలర్ల మేర నష్టపోతున్నట్టు అంచనా. పదేపదే సముద్ర కోతతో తీవ్రంగా దెబ్బతింటున్న ఉప్పాడ తీర ప్రాంత పరిరక్షణకు అవసరమైన డిజైన్, సమగ్ర ప్రాజెక్టు రిపోర్ట్, సాంకేతిక పర్యవేక్షణ బాధ్యతలను ఐఐటీ--మద్రాస్‌కు అప్పగిస్తూ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. రూ.323 కోట్లతో ఈ తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణం కానుంది.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ నగర వన యోజనతో పాటు రాష్ట్ర నిధులనూ సమకూర్చుకుని, కాంక్రీట్ జంగిల్స్ మధ్య గ్రీన్ లంగ్స్‌లా పనిచేసే నగర వనాలను కూటమి ప్రభుత్వం నిర్మిస్తోంది. పారిశ్రామిక ప్రగతితో పాటు పర్యావరణ పరిరక్షణకు సమ ప్రాధాన్యమిచ్చేలా ప్రతి పరిశ్రమ తన పరిధిలోని భూభాగంలో 33శాతాన్ని పచ్చదనంతో నింపాలన్న నిబంధనను కచ్చితంగా అమలు చేసే విధంగా రూపొందించిన ప్రణాళిక కూడా మంచి ఫలితాన్నిస్తోంది. మానవ తప్పిదాల కారణంగా భూ వాతావరణంలో ఇప్పుడు వస్తున్న మార్పులు ఇలాగే కొనసాగితే ఈ శతాబ్దం ఆఖరు నాటికి సగటు ఉష్ణోగ్రతలు పెరిగి మరిన్ని విపత్తులు, ఉపద్రవాలు తప్పవు. అందుకే పర్యావరణ పరిరక్షణ పద్ధతులపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల్లో వారిని భాగస్వాములుగా చేయడం ఎంతైనా అవసరం. అప్పుడే కూటమి ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ లక్ష్యం నెరవేరుతుంది.

# దేశం కోసం సర్వస్వాన్ని ధారపోసిన చింతలచెరువు హంపమ్మ

## మరచిపోతున్న మహాత్యాగానికి చరిత్రలో శాశ్వత స్థానం కల్పిద్దాం

భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఎందరో మహనీయుల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోయాయి. అయితే, దేశ స్వాతంత్ర్యం కోసం తమ సంపదను, ఆభరణాలను, వ్యక్తిగత సుఖసౌకర్యాలను త్యాగం చేసిన అనేక మంది సామాన్య ప్రజల చరిత్ర మాత్రం కాలగర్భంలో కలిసిపోతున్నది. అలాంటి అరుదైన దేశభక్తులలో రాయలసీమ నేల గర్వించదగ్గ మహాత్యాగి చింతలచెరువు హంపమ్మ ఒకరు.మహాత్మా గాంధీజీ చేపట్టిన హరిజనోద్యమ యాత్ర సందర్భంగా రాయలసీమ ప్రాంతానికి రావడం అనంతపురం జిల్లా చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది. 1933 డిసెంబర్‌లో ప్రారంభమైన హరిజన యాత్రలో భాగంగా మహాత్మా గాంధీ ఆంధ్ర ప్రాంతంలోని పలు ప్రాంతాలను సందర్శించారు. ఆ యాత్రలో భాగంగానే 1934 జనవరి 3న గాంధీజీ తన సహచరులతో కలిసి గుత్తి తాలూకా పరిధిలోని పెద్దవడుగూరు ప్రాంతానికి చేరుకున్నారు.మద్రాస్ మెరీనా బీచ్‌లో హరిజన యాత్ర సందర్భంగా జరిగిన సమావేశంలో గుత్తి ప్రాంతానికి చెందిన ప్రముఖులు పాల్గొని గాంధీజీ ఆలోచనలను, సందేశాన్ని ప్రత్యక్షంగా విన్నారు. స్వాతంత్ర్యోద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రజల సహకారం, ఆర్థిక వనరులు అత్యంత అవసరమని గాంధీజీ స్పష్టం చేశారు.స్థానిక ప్రముఖుడు కుమ్మెత్త చిన్నరపరెడ్డి ఆహ్వానం మేరకు గాంధీజీ పెద్దవడుగూరుకు విచ్చేశారు. గుత్తి రైల్వే స్టేషన్ నుండి ఆయనను స్వయంగా కారులో తీసుకువచ్చి, పెద్దవడుగూరులో బసకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. గాంధీజీ అక్కడ నాలుగు రోజుల పాటు బస చేసినట్లు స్థానిక చారిత్రక కథనాలు చెబుతున్నాయి.ఆ రోజులలో ఆయన ఉరవకొండ, కదిరి, ధర్మవరం వంటి ప్రాంతాలను సందర్శించి, తిరిగి రాత్రివేళ పెద్దవడుగూరుకు చేరుకునేవారు. ఎక్కడికి వెళ్లినా స్వాతంత్ర్యోద్యమం, సామాజిక సమానత్వం, అంటరానితనం నిర్మూలనతో పాటు దేశ సేవకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చేవారు.

### గాంధీజీ కోసం తరలివచ్చిన వేలాది ప్రజలు

గాంధీజీ పెద్దవడుగూరుకు వస్తున్నారనే వార్త చుట్టుపక్కల గ్రామాలకు చేరడంతో ప్రజల్లో అపారమైన ఉత్సాహం నెలకొంది. మహాత్ముడిని ఒక్కసారి చూడాలనే ఆశతో తెల్లవారుజామునే ప్రజలు సమావేశ ప్రాంగణానికి చేరుకున్నారు. సుమారు 12 వేల మంది ప్రజలు సభకు హాజరైనట్లు చెబుతారు.అంతటి భారీ జనసమూహాన్ని దృష్టిలో ఉంచుకొని ఎనిమిది అడుగుల ఎత్తులో ప్రత్యేక వేదికను నిర్మించారు. మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛంద సేవాదళ్ నాయకుడు కె. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది సేవాదళ్ సభ్యులు ప్రజలు శాంతియుతంగా ఉండేలా సేవలందించారు.ఉదయం 7 గంటల ప్రాంతంలో మహాత్మా గాంధీజీ సభా వేదికకు చేరుకున్నారు. చిన్నరపరెడ్డి



ఖద్దరు పూలమాలతో గాంధీజీకి ఘనస్వాగతం పలికి వేదికపైకి ఆహ్వానించారు. అనంతరం కమ్మర సాంబయ్య ప్రార్థనతో సభ ప్రారంభమైంది.గాంధీజీ తన ప్రసంగంలో అంటరానితనం నిర్మూలన, సామాజిక సమానత్వం, జాతీయ ఐక్యత, స్వాతంత్ర్యోద్యమ ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. ఆయన హిందీలో చేసిన ప్రసంగాన్ని శ్రీ సత్యనారాయణ తెలుగులోకి అనువదించారు.దేశ స్వాతంత్ర్యం కేవలం కొందరు నాయకుల పోరాటంతో సాధ్యం కాదని, ప్రతి భారతీయుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని గాంధీజీ పిలుపునిచ్చారు. దేశం కోసం త్యాగం చేయడమే నిజమైన దేశభక్తికి నిదర్శనమని ఆయన ప్రజలకు సందేశమిచ్చారు.

### హంపమ్మ త్యాగం... సభను కదిలించిన మహా క్షణం

అప్పుడే ఆ సభలో ఒక అపూర్వమైన ఘట్టం చోటుచేసుకుంది.పెద్దవడుగూరు సమీపంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన దేశభక్తురాలు హంపమ్మ తన ఇంటి నుంచి రూ.1,116 తొలి విరాళంగా తీసుకొచ్చి గాంధీజీకి అందజేశారు. ఆమె దేశభక్తి, త్యాగస్ఫూర్తిని చూసిన గాంధీజీ ఆమెకు నమస్కరించి తన ప్రసంగాన్ని కొనసాగించినట్లు స్థానిక చరిత్ర చెబుతోంది.కానీ హంపమ్మ త్యాగం అక్కడితో ఆగలేదు.సభ ముగిసిన అనంతరం ఆమె మరోసారి గాంధీజీ వద్దకు వెళ్లింది. తన వద్ద ఉన్న నగదుతో పాటు తన బంగారు ఆభరణాలను కూడా దేశ సేవ కోసం సమర్పించింది. చివరికి తన మంగళసూత్రాన్ని కూడా విరాళంగా ఇవ్వడానికి వెనుకాడలేదు.ఆమె చేసిన ఆ మహాత్యాగం సభలో ఉన్న వేలాది మందిని కదిలించింది.హంపమ్మను చూసి పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రజలు తమ వద్ద ఉన్న నగదు, బంగారు ఆభరణాలను దేశం కోసం విరాళంగా అందించడం ప్రారంభించారు. ఒక్క మహిళ చేసిన త్యాగం వేలాది మందిలో దేశభక్తి జ్వాలను రగిలించింది.సభా వేదిక నుండి బయలుదేరే సమయంలో గాంధీజీ స్వయంగా హంపమ్మను అభినందించినట్లు చెబుతారు. ఆమె చూపిన త్యాగస్ఫూర్తి ఆ సభకు ప్రేరణగా నిలిచింది.ఆ సందర్భంగా సుమారు రూ.27 వేల నగదు మరియు 5.5 కిలోల బంగారం విరాళాల రూపంలో సమకూరినట్లు చారిత్రక వివరాలు తెలియజేస్తున్నాయి. ఇది ఆ కాలంలో ఎంతటి భారీ మొత్తం అనేది నేటి తరానికి ఊహించడం కూడా కష్టం.

### మన చరిత్రను మనమే మరచిపోతున్నామా?

చింతలచెరువు హంపమ్మ పేరు నేడు ప్రధాన చరిత్ర పుస్తకాలలో పెద్దగా కనిపించకపోవచ్చు. కానీ ఆమె చేసిన త్యాగం మాత్రం భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయం కావాలి.విచారకరమైన విషయం ఏమిటంటే, మన ప్రాంతానికి, మన సంస్కృతికి సంబంధం లేని అనేక విషయాలను గొప్పగా చెప్పుకుంటూ, మన కళ్ల ముందే జరిగిన చారిత్రక ఘట్టాలను, మన స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని ధారపోసిన స్థానిక మహనీయులను మాత్రం మనవేం విస్మరిస్తున్నాం.చింతలచెరువు హంపమ్మ వంటి త్యాగధనుల గురించి భావితరాలకు తెలియజేయడం మన సామాజిక బాధ్యత.ఆమె త్యాగం వృథా కాకూడదు. ఆమె పేరు కేవలం ఒక గ్రామ జ్ఞాపకంగా మిగిలిపోకూడదు.

### హంపమ్మకు సముచిత గుర్తింపు ఇవ్వాలి

ఇప్పటికైనా ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థలు హంపమ్మ త్యాగానికి తగిన గుర్తింపు ఇవ్వాలి. గుత్తి--పెద్దవడుగూరు ప్రాంతంలోని ఒక ప్రధాన కూడలికి, రహదారికి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు లేదా మహిళా కళాశాలకు "చింతలచెరువు హంపమ్మ" పేరు పెట్టాలి.అదేవిధంగా, గాంధీజీ పెద్దవడుగూరులో నిర్వహించిన చారిత్రక సభను, హంపమ్మ చేసిన మహాత్యాగాన్ని స్మరించుకునేలా ఒక స్మారక శిలాఫలకాన్ని ఏర్పాటు చేయాలి. స్థానిక పాఠశాలల్లో, కళాశాలల్లో ఆమె త్యాగగాథను విద్యార్థులకు తెలియజేయాలి.చరిత్ర అంటే కేవలం రాజులు, మహారాజులు, ప్రముఖ నాయకుల జీవిత చరిత్ర మాత్రమే కాదు. దేశం కోసం తన సర్వస్వాన్ని అర్పించిన హంపమ్మలాంటి సామాన్య మహిళల త్యాగమే నిజమైన ప్రజా చరిత్ర.దేశ స్వాతంత్ర్యం కోసం తన మంగళసూత్రంతో సహా సర్వస్వాన్ని సమర్పించిన చింతలచెరువు హంపమ్మకు చరిత్రలో శాశ్వత స్థానం కల్పించడం మనందరి బాధ్యత.ఆమె పేరు ఒక కూడలిపై మాత్రమే కాదు---మన ప్రాంత చరిత్రలో, మన పిల్లల పాఠ్యాంశాల్లో, మన సమాజపు సామూహిక స్మృతిలో చిరస్థాయిగా నిలవాలి. చింతలచెరువు హంపమ్మను స్మరించుకోవడం అంటే కేవలం ఒక మహిళను గౌరవించడం కాదు... దేశం కోసం త్యాగం చేసిన ఒక యుగాన్ని గౌరవించడం.

డా. ముచ్చుకోట సురేష్ బాబు

# బడి పిల్లల భద్రత ..!

పిల్లలు పాఠశాలకు ఎందుకు వస్తారు? విద్యా విజ్ఞానాలతో వికసించటానికి. తమ సామర్థ్యాలను పెంపొందించుకొని రేపటి సమాజాన్ని మరింత మెరుగ్గా, మానవీయంగా తీర్చిదిద్దటానికి. అలాంటి విద్యాలయ ప్రాంగణాల నుంచే మరణ వార్తలు వినాల్సిరావడం ఎంత దిగ్భ్రాంతికరం! బడికి వెళ్లిన పిల్లలు కారణం ఏదైనా సరే.. ప్రాణాలు కోల్పోవటం ఏమిటి? ఇటీవల తరచూ విద్యార్థి మరణ వార్త దేశంలో ఎక్కడో ఒకచోట నుంచి వినిపిస్తూనే ఉంది. ఉపాధ్యాయులు మందలించటమో, దండించటమో, అనారోగ్యానికి గురవ్వటమో, సకాలంలో వైద్యం అందకపోవటమో, పాఠశాల ప్రాంగణంలో ప్రమాదం జరగటమో, ఆహార కలుషితమో, పరీక్షల్లో వైఫల్యమో.. కారణం ఏదైనా కావొచ్చు గాక! వికసించాల్సిన పిల్లలు విగతజీవులుగా మారటం తీవ్ర విషాదం. మన వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనం.విశాఖపట్నంలో ఆరేళ్ల యుకెజి విద్యార్థి తరగతి గదిలోనే కుప్పకూలి మరణించాడు. ఉపాధ్యాయురాలు దండించటమే కారణమని వార్తలొచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయి జిల్లాలో 13 ఏళ్ల ఎనిమిదో తరగతి బాలిక ఉపాధ్యాయుడి దండనకు గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఈ ఘటనలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు, మరో విద్యార్థిపై కేసు నమోదైంది. తమిళనాడులోని మదురై జిల్లా ఉసిలంపట్టిలో 16 ఏళ్ల బాలిక పాఠశాలలో అవమానకర పరిస్థితి ఎదురైందని ఆత్మహత్య చేసుకుంది. ఆ స్కూలు ప్రధానోపాధ్యాయురాలిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఫరీదాబాద్‌లో పదకొండో తరగతి విద్యార్థిని పాఠశాల భవనం మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. దాదాపు నాలుగు గంటలపాటు తరగతి బయట నిలబెట్టడమే దీనికి కారణమని ఆమె కుటుంబం ఆరోపిస్తోంది. ఈ ఘటనలన్నీ పాఠశాల వాతావరణం పిల్లల భద్రతకు, ఆత్మగౌరవానికి ఎంత కీలకమో చెబుతున్నాయి. క్రమశిక్షణ అంటే 'శిక్ష' అనే పాత ఆలోచన మారాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి. పిల్లల ప్రవర్తన వెనుక గల కుటుంబ పరిస్థితులు, నేర్చుకునే సామర్థ్యం, భయం, ఒత్తిడి, తోటి పిల్లల ప్రభావం, మానసిక సమస్యలు వంటి అనేక కారణాలను అవగాహనలో పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నాయి.జాతీయ నేర గణాంకాల సంస్థ వివరాల ప్రకారం... దేశంలో 2024లో 14,488 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇందులో కుటుంబ సమస్యల కారణంగా 3,101 మంది, అనారోగ్యం కారణంగా 1,347 మంది, ప్రేమ వ్యవహారాల కారణంగా 1,671 మంది, పరీక్షల్లో వైఫల్యం కారణంగా 1,071 మంది బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ గణాంకాల హెచ్చరిక ఏమిటి? ఒక విద్యార్థి సమస్యకు మూలం ఇంట్లో ఉండవచ్చు. కుటుంబ సమస్య పాఠశాలలో ప్రవర్తనా సమస్యగా బయటపడొచ్చు. చదువుపై ఒత్తిడి ఇప్పటికే ఉన్న మానసిక ఆందోళనను మరింత పెంచవచ్చు. అందువల్ల ప్రతి సమస్యకు 'క్రమశిక్షణ'ను పరిష్కారంగా చూడటం ప్రమాదకరం. విద్యార్థిలో అకస్మాత్తుగా కనిపించే ప్రవర్తనా మార్పులను గుర్తించే వ్యవస్థ ప్రతి పాఠశాలలో ఉండాలి. అవసరమైతే శిక్షణ పొందిన కౌన్సిలర్ ద్వారా సహాయం అందించాలి. తల్లిదండ్రులు, సమాజమూ తమ దృక్పథాన్ని మార్చుకోవాలి. మార్కులు తగ్గటం, పరీక్షల్లో ఫెయిలవ్వటం నేరమూ ఘోరమూ కాదని గ్రహించాలి. వైఫల్యాన్ని స్వీకరించటం నేర్చుకుంటే దాన్ని ఎలా అధిగమించాలో అలవర్చుకోవచ్చు. గెలవటం కన్నా జీవితం అత్యంత గొప్పది, విలువైనది. పిల్లలకు ఈ విషయాలను నేర్పటం చాలా అవసరం.అలాగే విద్యాసంస్థల్లో భవనాలు, హాస్టళ్లు, ఆహారం, వైద్య సదుపాయాలు విద్యార్థులకు భద్రతను ఇచ్చేవిగా ఉండాలి. రాజస్థాన్‌లోని జైపూర్‌లో పాఠశాల క్యాంటీన్‌లో ప్యాటీ తిన్న తర్వాత 17 ఏళ్ల విద్యార్థి అస్వస్థతకు గురై మరణించాడు. వెంటనే వైద్యం అందకపోవటం ప్రాణాలు పోవటానికి కారణమైందని కుటుంబం ఆరోపణ. ఆంధ్రప్రదేశ్‌లోని సాలూరులో పాఠశాల ప్రహరీ గోడ కూలి పదో తరగతి విద్యార్థి మరణించాడు. మరో విద్యార్థి గాయపడ్డాడు. మహారాష్ట్రలోని జవ్హర్ ఆశ్రమ పాఠశాల హాస్టల్‌లో పాము కాటేయడంతో ముగ్గురు బాలికలు మరణించారు. విద్యార్థినులు నేలపైనే నిద్రిస్తున్నారని, పడకలు లేవని జాతీయ మానవ హక్కుల కమిషన్ పేర్కొంది. పేద, గిరిజన, దళిత విద్యార్థులు చదువుకునే హాస్టళ్లు, పాఠశాలల్లో భద్రత, రక్షణ కొరవడిన పరిస్థితి పిల్లల ప్రాణాల మీదికి తెస్తోంది. 2016-24 మధ్య మన రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ హాస్టళ్లలో వివిధ అనారోగ్య కారణాలతో 451 మంది విద్యార్థులు మరణించినట్లు 2025 డిసెంబరు 31న హైకోర్టు ప్రస్తావించింది. ఆరోగ్య తనిఖీ, వైద్యసదుపాయం వారికి నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ తరువాత కూడా సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల మరణాలు సంభవిస్తూ ఉండడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. మనం చూస్తున్న ఈ దుష్పరిణామాలకు నయా ఉదార ఆర్థిక విధానాలతోనే బీజం పడింది. విద్యారంగంలో లాభాలు గడించే కార్పొరేటు వ్యవస్థ విస్తరించటం మొదలు పెట్టాక చదువుల స్వభావమూ, స్వరూపమూ మారిపోయింది. రేపటి పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు ఏ కారణంతో మరణించినా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఆర్థికంగా, సామాజికంగా ఒత్తిడి లేని విద్యావిధానాన్ని అమలు చేయాలి.

# భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ప్రత్యేక పూజల్లో జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణతో కలిసి పాల్గొన్న మంత్రి పొంగులేటి**
**ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా పనులు పూర్తిచేయాలి**
**గోదావరి పుష్కరాల ప్రారంభం నాటికి ఘాట్,అభివృద్ధి నిర్మాణ పనులు సిద్ధం చేయాలి అధికారుల ఆదేశించిన మంత్రి పొంగులేటి**





భద్రాచలం సెప్టెంబర్ 4 నిర్భయ వార్త ప్రతినిధి. భద్రాద్రి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని శుక్రవారం తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం, పినపాక,అశ్వారావుపేట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, పాయం వెంకటేశ్వర్లు,జారే ఆదినారాయణ లతో కలసి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దేవాలయానికి చేరుకున్నారు.మంత్రి పొంగులేటిని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్,ఆలయ ఈ.ఓ దామోదర్, తహసీల్దార్ రవి కుమార్, ఆలయ అధికారులు, అర్చకులు, ఘనస్వాగతం పలికారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, మంత్రి పొంగులేటి సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు.అనంతరం దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి క్షుణ్ణంగా పరిశీలించారు.చిత్రకూట మండపం పరిసరాలను,గోశాల ప్రాంతాన్నీ,అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్ ను, ఆర్కిటెక్చర్లను సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ఆదేశించారు.ఈ ఏడాది డిసెంబర్ నెలలో జరిగే ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలలోపు అన్ని పనులు పూర్తయ్యాలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. అదేవిధంగా వచ్చే ఏడాది 2027 జూన్ - జులై నెలలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రు. 276 కోట్ల నిధులు ఆలయ పరిసరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్ఠంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. దక్షిణాయోధ్యగా పేరు గడించిన భద్రాచలం పుణ్యక్షేత్రం ఆలయ అభివృద్ధికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలలో పాల్గొని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.భద్రాచలం ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వెంట వివిధ శాఖల అధికారులు,ఆలయ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## భద్రాచలం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే...



భద్రాచలం సెప్టెంబర్ 4 నిర్భయ వార్త ప్రతినిధి. జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు మేరకు భద్రాచలం నందు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో ఎంపిక చేసిన ఎనిమిది మంది ఉత్తమ ఉపాధ్యాయులను 5 సెప్టెంబర్ తేదీన స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో సాయంత్రం మూడు గంటల నుండి అవార్డు ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. దీఎ రత్నకుమారి SA Biological science, K. పుష్పలత SA Physical science ZPGHS భద్రాచలం, దీ. జయ బాబు SA Biological science, P. H >eTDì SA Social GHS భద్రాచలం, ా అరుణకుమా] SGT MPPS లంబాడి కాలనీ, ా ఆశాలత SGT MPUPS జగదీష్ కాలనీ, S I<û$ MPPS రెవిన్యూ కాలనీ, + తిరుమల కుమారి ా+ు వీరాూ తాత గుడి సెంటర్ ఎంపికైనట్లు బెక్కంటి తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమంలో మండలంలో పాఠశాలల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న 8 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సన్మానిస్తామని దానికి అన్ని సంఘాల సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. సందర్భంగా భద్రాచలం మండల అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల బాధ్యులు టి రామకృష్ణ, బి కృష్ణ, టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు ఎస్ విజయ్ కుమార్, కే శ్రీనివాసరావు, పి ఎస్ వి ప్రసాద్ బాబు, ఆట సంఘ నాయకులు కలం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.. బి ఆర్ ఎస్ మాజీ ఎంపీపీ రేసు.లక్ష్మీ...



దుమ్ముగూడెం సెప్టెంబర్ 4 నిర్భయ వార్త ప్రతినిధి. దుమ్ముగూడెం: ఎన్నికల్లో మహిళకు ఇచ్చిన వాగ్దానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేకుంటే మహిళల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం కనుమరుగు కాక తప్పదని మాజీ ఎంపీపీ, బి.ఆర్.ఎస్ పార్టీ మహిళా నాయకురాలు రేసు.లక్ష్మీ హెచ్చరించారు.శుక్రవారం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మండలంలో మహిళకు ఇచ్చిన వాగ్దానాల బాకీ కార్డులను మహిళలకు పంపిణీ చేస్తూ ఎంపిపి రేసు.లక్ష్మీ మాట్లాడుతూ "ఎన్నికల్లో గెలుపు కోసం 6 గ్యారెంటీలు,420 అబద్ధపు హామీలు,వాగ్దానాలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని 1000 రోజులు దాటినా అమలు చేయలేదని,మహిళకు నెలకు 2500,విద్యార్థినులకు స్కూటర్లు,పెళ్లి కుమార్తెకు తులం బంగారం,వంటగ్యాస్ 500 లకే లాంటి వాగ్దానాలు,హామీలను,తక్షణమే ప్రతీ ఒక్కరికి అందించాలని డిమాండ్ చేశారు.పేద ప్రజలకు అడక్కుండానే అనేక సంక్షేమ పథకాలను గత ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తే వాటిని ఎగగొట్టేందుకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు.పేదల, మహిళ ల కు ఇచ్చిన హామీలు ఇవ్వకుంటే,వారి ఆగ్రహంతో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ దుమ్ముకొట్టుకు పోతుందని,హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్. మండల కన్వీనర్ కణితి.రాముడు, కో కన్వీనర్ జానీ పాషా,నాయకులు తంతరపల్లి. వెంకటేశ్వరరావు, వాగే. కృష్ణ,సొంపాక. మంగయ్య, కుంజ. గౌరమ్మ, సోడి. రాణి,జట్ల. రమణ,సొంపాక. తిరుపతమ్మ,సొంపాక. లక్ష్మీ,మీడియం. కనకమ్మ,కణితి. రమాదేవి మడకం. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు..

## ఏజెన్సీలో ఆగని 'ఫైనాన్స్' దందా: టూ వీలర్ రుణాల పేరుతో అమాయక గిరిజనులకు నిలువు దోపిడీ!






అశ్వారావుపేట సెప్టెంబర్ 4 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) ఏజెన్సీ ప్రాంతమైన అశ్వారావుపేట పట్టణంలో ప్రైవేట్ టూ వీలర్ ఫైనాన్స్ సంస్థలు, వ్యాపారుల అక్రమార్జన హద్దుమీరుతోంది. స్థానిక గిరిజనులు, పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, చట్ట నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ భారీగా దోపిడీకి పాల్పడుతున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 1/70 చట్టానికి తూట్లు.. ఇష్టారాజ్యంగా రేట్లు! గిరిజన ప్రాంతాల పరిరక్షణకు, ఆర్థిక పరిరక్షణకు ఉద్దేశించిన '1/70' చట్టం అమలులో ఉన్నప్పటికీ ఫైనాన్షియర్లు ఏమాత్రం లెక్కచేయడం లేదు. చెప్పేది ఒకటి.. చేసేది ఇంకొకటి: వాహనం కొనే సమయంలో ఒక మాట చెప్పి, ఆ తర్వాత అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారు. రేట్ల బాదుడు: గిరిజన ప్రాంతం కావడంతో ద్విచక్ర వాహనాల ధరలను ఇష్టారీతిగా పెంచి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అసంపూర్తి పత్రాలపై ముందస్తు సంతకాలు! రుణాలు మంజూరు చేసే సమయంలో ఫైనాన్షియర్లు కస్టమర్ల నుంచి ఖాళీ కాగితాలు, అసంపూర్తిగా ఉన్న అగ్రిమెంట్లు, ట్రాన్స్‌ఫర్ ఫారాలు మరియు స్టాంప్ పేపర్లపై "తర్వాత పూర్తి చేస్తాం" అని నమ్మబలికి ముందే సంతకాలు తీసుకుంటున్నారు. ఆ తర్వాత తమకు తోచిన విధంగా నిబంధనలు, అంకెలు రాసుకుంటూ రుణగ్రహీతలను కోలుకోలేని దెబ్బతీస్తున్నారు.

**రోజువారీ పెనాల్టీలు.. హిడెన్ ఛార్జీల భారం!**

ఫైనాన్స్ ఇచ్చే సమయంలోనే కాకుండా, ఆ తర్వాత కూడా రకరకాల పేర్లతో అదనపు బాదుడు మొదలుపెడుతున్నారు. వడ్డీతో పాటు ప్రాసెసింగ్ ఫీజులు, హిడెన్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈఎంఐ చెల్లింపు ఒక్క రోజు ఆలస్యమైనా సరే, రోజువారీ పెనాల్టీలు, జరిమానాల పేరుతో ఖాతాదారుల నుంచి అక్రమంగా డబ్బులు గుంజుతున్నారు.

**అధికారులు తక్షణమే స్పందించాలి!**

అమాయక ప్రజలను మోసం చేస్తూ, ఏజెన్సీ చట్టాలను బొందపెడుతున్న ఈ ప్రైవేట్ ఫైనాన్షియర్లు మరియు షోరూం నిర్వాహకులపై సంబంధిత అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసి గిరిజనులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉపాధ్యాయులపై రాహుల్ రచన కవిత రూపంలో అభినందనలు

భద్రాచలం సెప్టెంబర్ 4 నిర్భయ వార్త ప్రతినిధి. విద్యార్థుల ఊహలకు ఊపిరిలూదుతూ ఉన్నత స్థానాలను చేరేలా వారిని ఉత్సాహపరిచే ఉపాధ్యాయులకు విద్యార్థుల గుణగణాలను గుర్తిస్తూ , గుణాత్మకమైన విద్య వైపు గురిపెడుతూ గమ్యాన్ని చేరేలా గతిశక్తినిచ్చే గురువులకు విద్యార్థుల సాధకబాధకాలు తెలుసుకుంటూనే సమాజం పట్ల బాధ్యతగా బ్రతికేలా తీర్చిదిద్దు బోధకులకు అధ్యాయాలను ఆద్యంతం అర్థవంతంగా అప్పచెపుతు, పరీక్షల్లో ప్రతి ఒక్కరు ఉతీర్ణులయేలా ఉపకరించే అధ్యాపకులకు ఆచరణాత్మక అంశాలను అచ్చెరువొందేలా అందిస్తూ ఆద్యంతం అడుగడుగడుగునా అండగా వుండే ఆచార్యులకు సగటు మనిషి జీవితసారాన్ని తమ విషయజ్ఞానంతో సానబెట్టి సారవంతంగా , సమోన్నతంగా చేయు సార్లకు విద్యార్థుల మేధాసంపత్తిని పదునుపెడుతూ , అంతర్లీన ప్రతిభను మేలుకొలుపుతూ పదిమంది మెచ్చేలా ప్రతి ఒక్కరు మెరిసేలా చేసే మేడంలకు తమపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని తప్పనట్టు, వారి తనయులను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దే టీచర్లందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.



# అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో ఒకే రోజు 5 ప్రసవాలు విజయవంతం!

**తల్లులు, శిశువులు క్షేమం; వైద్య బృందానికి వెల్లువెత్తుతున్న అభినందనలు**







అశ్వారావుపేట సెప్టెంబర్ 4 (నిర్భయ వార్తలు జిల్లా ప్రతినిధి) అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి వైద్యులు తమ అత్యుత్తమ వైద్య సేవలతో మరోసారి వార్తల్లో నిలిచారు. నిరంతర శ్రమ, చాకచక్యంతో ఒకే రోజులో ఐదు ప్రసవాలను విజయవంతంగా నిర్వహించి, ప్రభుత్వ వైద్యాధికారుల నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఒకే రోజులో నాలుగు సాధారణ (నార్మల్) ప్రసవాలు, అత్యవసర పరిస్థితిలో మరొకరికి శస్త్రచికిత్స (సిజేరియన్) ద్వారా విజయవంతంగా ప్రసవం పూర్తి చేశారు. వైద్య బృందం సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రస్తుతం తల్లులు, నవజాత శిశువులు అందరూ సురక్షితంగా, పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని ఆసుపత్రి సూపరింటేండెంట్ డాక్టర్ రాధా రుక్మిణి వెల్లడించారు. రోగుల సేవలోనే సంతృప్తి -- సూపరింటెండెంట్ డాక్టర్ రాధా రుక్మిణి ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వసతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయాల్లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, డీసీహెచ్ఎస్ రవి బాబు అందిస్తున్న నిరంతర ప్రోత్సాహమే ఈ విజయాకి కారణమని కొనియాడారు. **వైద్య బృందానికి వెల్లువెత్తుతున్న అభినందనలు,**

ఈ అరుదైన ఘనతను సాధించడంలో కీలకపాత్ర పోషించిన గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ వర్ధిని, నర్సింగ్ ఆఫీసర్లు ప్రమోలా రాణి, గణేష్, స్వరూపరాణి మరియు హాస్పిటల్ సిబ్బందిని పలువురు అధికారులు, స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

**మారిన ప్రభుత్వ వైద్య రూపురేఖలు**

గతంతో పోలిస్తే ప్రస్తుతం ఏరియా ఆసుపత్రిలో 24 గంటలూ వైద్యులు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటుండటంతో ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరిగింది. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తుండటం, రోగుల, బంధువులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ పట్టాలకు అధికారుల ఆసరా- ప్రభుత్వ భూముల్లో గిరిజనేతరుల పాగా

**అక్రమ పట్టాల పై చర్యలు తీసుకోవాలి. గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనేం ప్రతాప్ అధికారులకి ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమే పట్టింపే లేని మండల రెవెన్యూ అధికారి.**



ములుగు సెప్టెంబర్ 4 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ సమావేశం ఏర్పాటు చేశారు వలస గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలని,గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనేం ప్రతాప్ డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ హాజరై మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల భూబదలాయింపులు నిరోధించే 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ భూములు గిరిజననేతర్ల పరం కాకూడదు అనే ఉద్దేశంతో అనాటి ప్రభుత్వాలు తెచ్చిన,ఎల్ టి ఆర్,1/70, పిసా చట్టాలను రెవిన్యూ అధికారులు ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. వెంకటాపురం మండలం మరికల(జెడ్)లో అనేక భూ అక్రమాలు జరిగాయని, వాటికి నిదర్శనంగా సర్వేనెంబర్ 123,122,120 గల సర్వే నెంబర్లు గిరిజనేతరులకు వందల ఎకరాల అక్రమ పట్టాలు చేశారని పూనెం ప్రతాప్ అన్నారు. డిజిటల్ రికార్డులు తారుమారు చేస్తూ, భూభారతిలో డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ తో నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరుల పేర్లను నమోదు చేస్తూ అధికారులే అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.తప్పుడు పత్రాలతో 1/70 నిబంధనలు ఉల్లంఘించి భూమి హోక్కుపత్రాలు పొందారని,ఇది రెవెన్యూ అధికారులకి తెలిసిన ఎందుకు మౌనం వహిస్తున్నారని, ఇది చాలా సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు.ఈ అక్రమ పట్టాల విషయమై మండల రెవెన్యూ అధికారికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదని ఆయన మండిపడ్డారు. త్వరలో ఈ విషయమై హైకోర్టు పిటిషన్ దాఖలా చేసి పట్టా మార్పిడి సవాల్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి రాజేష్, తాటి లక్ష్మయ్య, భీమయ్య, సిద్దు, చంటి, కొమరయ్య,రమేష్,చందు,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఆలయ పునః నిర్మాణాల్లో వేగం పెంచాలి : రాష్ట్ర మంత్రి పొంగులేటి

**భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో మంత్రి పొంగులేటి సమావేశం**

**గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు : విలేఖరుల సమావేశంలో : మంత్రి పొంగులేటి..**





భద్రాచలం సెప్టెంబర్ 4 నిర్భయ వార్త ప్రతినిధి. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం దర్శించుకున్న అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి సమీక్షా సమావేశం క్షేత్రస్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..భద్రాచలం ఆలయ నిర్మాణ పనులు ప్రతీ రోజు పకడ్బందీగా చేయాలని,మూడు షిఫ్ట్ లుగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని 24గంటలు పని జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 25శాతం పనులే జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.పనుల్లో అలసత్వం వహిస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరించారు.దేవాదాయశాఖ పై తమకు ఎంతో నమ్మకం ఉందని, నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా ఆలయ నిర్మాణాలు జరిపించాలని సూచించారు. అదేవిధంగా ఆలయానికి తీసుకొనే రాళ్ళ నాణ్యత ఖచ్చితంగా ఉండాలని,మేలిమి కలిగిన వాటిని నిర్మాణాలకు ఉపయోగించాలని సంబంధిత నిర్మాణ సిబ్బందికి తెలిపారు.ఎటువంటి అవసరాలు ఉన్న దగ్గర ఉండీ చూసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్ ను మంత్రి ఆదేశించారు.ఆలయ నిర్మాణాలకు ఏ నిర్ణయాలైన తక్షణమే తీసుకోవాలని,వాటి జాబితా ప్రణాళిక ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల అందించాలన్నారు. ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపి,అనుమతి తీసుకొని వాటిని తక్షణమే మంజూరు చేయిస్తానని అధికారులకు మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆలయ ఈ.ఓ దామోదర్, క్షేత్ర కన్సల్టెంట్ ప్రతినిధులు సత్య కృష్ణ, సూర్యనారాయణమూర్తి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు : విలేఖరుల సమావేశంలో : మంత్రి పొంగులేటి.. గతంలో పదేళ్ళు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే.. మనకు పోలవరం ముప్పు పొంచి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం భద్రాచలంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో దేవస్థాన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలను, భద్రాచలం చుట్టుపక్కల ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేయడం బాధాకరమని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో ప్రస్తుతం వరదలు లేకున్నా... భవిష్యత్ లో భద్రాచలం నుంచి ములుగు వరకు సాధారణం కంటే 20-25 అడుగుల వరకు అధికంగా బ్యాక్ వాటర్ ఉధృతి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. గతంలో సి డబ్ల్యూ సి, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు విన్నవించినా.. వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. పోలవరానికి తాము వ్యతిరేకం కాదని .. తెలంగాణలో ముంపు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పార్లమెంట్ సమావేశాల నాటికి తెలంగాణ ఎంపీలు, గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి.. పోలవరం ప్రభావంతో జరిగే వరద ముప్పు తీవ్రతను వివరించి.. పునః పరిశీలించాలని కోరతామని ప్రకటించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై కారేపల్లిలో బీఆర్ఎస్ కదం తొక్కింది.ఎమ్మెల్సీ తాతా మధుసూదన్





కారేపల్లి సెప్టెంబర్ 04నిర్భయవార్త రిపోర్టర్. అధికారంలోకి వచ్చేందుకు ఆచరణ సాధ్యంకాని అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్సీ తాతా మధు హెచ్చరించారు. ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వైరా నియోజకవర్గం కారేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 'వంటా-వార్పు' నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బానోత్ చంద్రావతి, వైరా మెంబర్షిప్ ఇంచార్జి గుండాల (ఆర్జేసి) కృష్ణ, నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో రైతులు, పేదలు, మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తే.. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000కు, దివ్యాంగులకు రూ.4000కు పెంచి ఆసరాగా నిలిచారని గుర్తుచేశారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలు అందించిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. రైతుబంధు కింద ఎకరానికి రూ.10,000 సాయం, ఉచిత విద్యుత్, సకాలంలో సాగునీరు అందించి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన చరిత్ర కేసీఆర్‌ది అయితే.. నేడు కాంగ్రెస్ పాలకులు వరి వేస్తే ఉరి అంటూ రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. రూ.15,000 రైతుభరోసా, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2500, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలంటూ ఎన్నికల వేళ ఊదరగొట్టిన కాంగ్రెస్.. గద్దెనెక్కాక ఆ హామీలను గాలికొదిలేసిందని విమర్శించారు. గోదావరి జలాలను ఆంధ్రా పాలకులు అక్రమంగా తరలించుకుపోతున్నా ప్రస్తుత ప్రభుత్వం నోరు మెదపడం లేదని, ప్రాజెక్టుల మోటార్లు ఆన్ చేసి చెరువులు నింపే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. స్థానిక అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకుండా, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిధులను సైతం నిలిపివేసి కేవలం భూములు అమ్ముకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో నడవాలన్నా, ప్రజల సంక్షేమం నిలబడాలన్నా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, రాబోయే రోజుల్లో వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పూర్వవైభవాన్ని సాధిస్తుందని ఆయన స్పష్టం చేశారు.అనంతరం ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం కోట మైసమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన 'వంటా-వార్పు' కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉన్నం వీరేందర్, ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాస్ కట్టా కృష్ణార్జున, పోట్ల శ్రీనివాసరావ, బాణాల వెంకటేశ్వర్లు, మనీషా, ముత్యాల వెంకటప్పారావు, మద్దెల రవి, రాందాస్, గౌస్, స్థానిక సర్పంచులు కుమార్, అంతోటీ అచ్చయ్యా, వడియాల కృష్ణారెడ్డి, మరియు తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థినీపై దాడి




సంగారెడ్డి సెప్టెంబర్ 4 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోకి మాస్కులు ధరించి వచ్చిన ఇద్దరు యువకులు ఓ విద్యార్థినిపై దాడి చేశారు! పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మూడో అంతస్తులు ఆమె చేతులు కట్టేసి నోట్లో రుమాలు కుక్కి చిత్రహింసలకు గురిచేసి పరారయ్యారు.వీడియో తీసి విద్యార్థిని తండ్రికి పంపించారు. స్పృహ తప్పిన బాధితురాలని ఆస్పత్రికి తరలించారు.కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నట్లు పట్టణ సీఐ నాయుడు తెలిపారు.

# శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు




జిన్నారం సెప్టెంబర్ 4 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: ఐడిఏ బొల్లారం డివిజన్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా భక్తిగీతాలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడం ఎంతో ముఖ్యం" అని పేర్కొన్నారు.మన సంస్కృతి -- మన సంప్రదాయం -- మన బాధ్యత అని అన్నారు.పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్లు సింహాచలం, మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శనం అనంతరం సమీక్ష సమావేశం

**పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు , పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు , అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ ...**





భద్రాచలం, సెప్టెంబర్ 4, నిర్భయ వార్త ప్రతినిధి. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు , పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు , అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ , భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ , రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను, కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం సబ్ డివిజన్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు.తాళ్ల రవి కుమార్ కుటుంబానికి పరామర్శఅనంతరం బ్యాంక్ స్ట్రీట్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు తాళ్ల రవికుమార్ సతీమణి కీ.శే. తాళ్ల ఉదయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వాములై మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకుందాం బొల్లారం సిఐ



జిన్నారం సెప్టెంబర్ 4 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: ఐడి బొల్లారం డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో సీఐ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో సిఐ మాట్లాడుతూ కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్లో మండపాల ఏర్పాట్లకు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ కలెక్షన్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మండపాల పర్యవేక్షణ ఎల్లప్పుడూ ఉండాలని సూచించారు అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనాలకు తావు ఇవ్వకుండా ఉత్సవ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు సహకరించాలని కోరారు. పోలీస్,విద్యుత్, డివిజన్ శాఖల అధికారులు సిబ్బందితో సహాయముతో ఉత్సవాలను జయప్రదంగా జరుపుకొనుటకు సహకరించాలన్నారు కార్యక్రమంలో ఎస్సై అక్షిత రెడ్డి, ఏఎస్ఐ ఏఎస్ఐ పుండరీకం, స్థానిక ప్రజాప్రతినిధులు నవీన్ కుమార్, సత్యనారాయణ, స్థానికులు,యువకులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిర మహిళాశక్తి పథకం అండ

## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన మంత్రి సీతక్క.



ఖమ్మం/ సత్తుపల్లి సెప్టెంబర్ 04 నిర్భయవార్త రిపోర్టర్. మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవిస్తూ, ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులుగా మారాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మహిళల చేతుల్లో డబ్బు ఉండాలని, తమకు నచ్చిన విధంగా జీవించే ఆర్థిక స్వేచ్ఛను కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని సిద్ధారం రోడ్డులో గల ఎం.ఆర్. గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో 1000 రోజుల ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన ఇందిర మహిళాశక్తి సదస్సులో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌లతో కలిసి పాల్గొన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరవుతున్నారంటే ప్రభుత్వంపై వారికి ఉన్న ప్రేమ, విశ్వాసానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వారి ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని మంత్రి తెలిపారు. మహిళలు తమకు నచ్చిన వ్యాపారాలను ప్రారంభించి, స్వయం ఉపాధి పొందుతూ కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. ఇందుకోసం మహిళా సంఘాలకు ఏపీఎంలు, డీఆర్‌డీఓ అధికారులు అవసరమైన సహకారం అందిస్తారని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి గత రెండున్నరేళ్లలో పంచాయతీరాజ్, మహిళా సంఘాల సంక్షేమం, తాగునీరు తదితర రంగాల్లో సుమారు రూ.300 కోట్ల వరకు నిధులు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పల్లె, గూడెం, తండా, వాడలో అవసరమైన సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంఘాలు కేవలం పొదుపు, రుణాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోకి రావాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళా అర్థిక పురోగతికి కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మేడారం జాతర సందర్భంగా మహిళా సంఘాలకు సుమారు రూ. 6 కోట్ల మేర రుణ సహాయం అందించగా, మహిళలు కేవలం 15 రోజుల్లోనే సుమారు రూ.9 కోట్ల వ్యాపారం చేసి లాభాలు ఆర్జించారని గుర్తుచేశారు. సత్తుపల్లిలో కూడా టిఫిన్ సెంటర్లు, క్యాంటీన్లు, డెయిరీ, పౌల్ట్రీ, సోలార్, కుట్టు యూనిట్లు, స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తుల ఆధారంగా వివిధ వ్యాపారాలు ప్రారంభించాలని సూచించారు. స్థానికంగా లభించే ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి విక్రయిస్తే మహిళలకు మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, కలెక్టరేట్లు, ఇతర ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో మహిళా సంఘాలతో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో మహిళలు క్యాంటీన్ల ద్వారా నెలకు రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రుణ బీమా సదుపాయం కల్పిస్తూ, రుణం తీసుకున్న సభ్యురాలు మరణించిన సందర్భంలో నిర్దిష్ట పరిమితి వరకు రుణాన్ని మాఫీ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రమాదవశాత్తు మహిళలు మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.10 లక్షల వరకు సహాయం అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆత్మగౌరవ భవనాలుమహిళా సంఘాల సమావేశాలు చెట్ల కింద లేదా ఇతరుల ఇళ్ల వద్ద నిర్వహించాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వీవో భవనాలను నిర్మిస్తోందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక వీవో భవనాలు మంజూరు చేశామని, ఇంకా అవసరమైన భవనాలను కూడా మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా సమాఖ్యల కోసం రూ. 5 నుంచి రూ.7 కోట్ల వ్యయంతో భవనాలను నిర్మిస్తున్నామని, మహిళల శిక్షణ, సమావేశాలు, వ్యాపార కార్యకలాపాలకు అవి ఉపయోగపడతాయని చెప్పారు. మహిళల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత మహిళలకు అక్షరాస్యత కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులందరికీ చదువు నేర్పించాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. మహిళలు విద్యావంతులై, తమ పిల్లలను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు స్వేచ్ఛ మహిళలు అత్యవసర సమయాల్లో తమ పనుల కోసం ఎక్కడికైనా స్వేచ్ఛగా వెళ్లే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు మహిళలు సులభంగా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేర్లపై మహిళలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేర్లపై మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇల్లు, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ ప్రయోజనాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని, మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీలుగా మార్చి సిబ్బందికి వేతనాలు పెంచామని, రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంగన్వాడీ పిల్లలకు యూనిఫాంలతో పాటు అల్పాహారం, పోషకాహారం అందించే కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లోనే చిన్నారులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలను తప్పనిసరిగా ప్రైవేట్ పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ అంగన్వాడీలను మరింత బలోపేతం చేస్తున్నామని వివరించారు. స్థానిక వనరులను ఆదాయ వనరులుగా మార్చుకోవాలి గ్రామాల్లో లభించే సహజ వనరులు, అటవీ ఉత్పత్తులు, సంప్రదాయ ఆహార పదార్థాలను మహిళలు వ్యాపారాలుగా మలచుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పపువ్వు లడ్డూల వంటి స్థానిక ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, వాటిని పరిశుభ్రంగా, నాణ్యతతో తయారు చేసి మార్కెట్ చేస్తే మహిళలకు మంచి ఆదాయం లభిస్తుందని చెప్పారు. మహిళలు ప్రతి నెలా రూ.10 వేల నుంచి ప్రారంభించి లక్షలు, చివరకు కోట్లు సంపాదించే స్థాయికి ఎదగాలన్న పట్టుదలతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందిస్తున్న పథకాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. చిన్న స్థాయిలో కుట్టు మిషన్‌తో ప్రారంభించిన మహిళలు నేడు పెద్ద కంపెనీలు నిర్వహించే స్థాయికి ఎదుగుతున్నారని అన్నారు. ఇందిర మహిళాశక్తి కార్యక్రమం కింద మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో కూడా మహిళల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం కావడం విశేషమని, దాని ద్వారా నెలకు సుమారు రూ. 2.50 లక్షల వరకు ఆదాయం లభించే అవకాశం ఉందని చెప్పారు. చిన్న స్థాయి వ్యాపారం నుంచి పెద్ద స్థాయి పరిశ్రమల వరకు మహిళలను భాగస్వామ్యం చేస్తూ ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, బీమా తదితర సౌకర్యాలు కల్పించడం ద్వారా ఆర్థిక భద్రతను కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రుణం తీసుకున్న సభ్యురాలు మరణించిన సందర్భంలో కుటుంబ సభ్యులపై రుణభారం పడకుండా లోన్ ఇన్సూరెన్స్, లోన్ వేవర్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మహిళలు ఒకే రంగంకు పరిమితం కాకుండా వివిధ వ్యాపార, పారిశ్రామిక రంగాల్లోకి అడుగుపెట్టి ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు ఐక్యతతో ముందుకు సాగుతూ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, గతంలో మహిళా సంఘాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, రుణాలపై అధిక వడ్డీ భారంతో చాలామంది సభ్యులు సంఘాల నుంచి వైదొలిగిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాల కోసం ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేసి మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత విస్తరిస్తున్నామని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్తగా సుమారు 470 మహిళా సంఘాలు ఏర్పడటం మహిళల్లో పెరుగుతున్న చైతన్యానికి నిదర్శనమన్నారు. మహిళా సంఘాలకు వారి అర్హతను బట్టి పెద్ద మొత్తంలో రుణాలు అందిస్తున్నామని, ఈ రుణాలపై మహిళలు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తోందని తెలిపారు. రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వం భరిస్తోందన్నారు. మహిళల కోసం ప్రమాద బీమా, లోన్ బీమా వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, లోన్ బీమా కింద ఇప్పటికే సుమారు 870 మంది సభ్యులకు ప్రయోజనం అందించామని ఎమ్మెల్యే తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వ్యాపార అవకాశాలు, సోలార్ యూనిట్లు, ఇతర ఉపాధి కార్యక్రమాలు మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహ్మాన్ బేగం, కల్లూరు ఏసీపీ వసుందర, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

## క్రమశిక్షణతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలి.



చర్ల, సెప్టెంబర్ 4 నిర్భయ వార్త ప్రతినిధి. విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని గాదంశెట్టి ప్రసన్న లక్ష్మి అన్నారు. వస్త్ర వ్యాపారి గాదంశెట్టి నరసింహారావు – ప్రసన్న లక్ష్మి దంపతుల కుమారుడు నరసింహ దేవ జన్మదినం సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం, శబరి బాలికా నిలయ విద్యార్దులకు 50 కేజీల బియ్యం, భోజనం, బిస్కట్స్, పెన్నులు, పండ్లను అందచేసారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో ప్రసన్నలక్ష్మి విద్యార్దులను ఉద్దేసించి ప్రసంగించారు. సంస్ద ద్వారా ఆదివాసీ చిన్నారులకు విద్యనందించడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను జారవిడవకుండా సద్వినియోగపరుచుకొని ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిలయ కమిటీ కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్ది నిలయంకు ప్రభుత్వం నుండి నిదులు మంజూరు కావని కేవలం దాతల సహకారంతోనే నడుస్తుందని వివరించారు. దాతల నుండి నేరుగా నగదు సేకరించకుండా వారి ద్వారానే వస్తు రూపేనా సేకరిస్తుందని తెలిపారు. ప్రసన్నలక్ష్మి దంపతులు వివిద సందర్భాలలో విద్యార్థుల చదువులకు సహకరించడం సంతోషకరమని పేర్కొన్నారు. పేద ఆదివాసీ విద్యార్దులపై ఈ దంపతులు చూపుతున్న ప్రేమాభిమానాలు అందరికి ఆదర్శనీయమని అన్నారు. దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు మంచిగా విద్యనభ్యసించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొమరం భీం నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, గాదంశెట్టి సుధారాణి, నంబూరి అశ్వని, లక్ష్మి నర్సింహ దివిత, లేక్ష్యశ్రీ, నిలయ ప్రముఖ్ లు వరలక్ష్మి, సంతోష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మానికి దిక్సూచి శ్రీకృష్ణ పరమాత్ముడు

## ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్.

కామేపల్లి సెప్టెంబర్ 04 నిర్భయవార్త రిపోర్టర్. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా దేశమంతటా పల్లెల్లో, గ్రామాలలో, నగరాలలో పట్టణాలలో జరుపుకునే వేడుకలులో భాగంగా బాలకృష్ణుడు గా ఉన్నప్పుడు గోపికలు ఉట్టిపై దాచిన వెన్నను దొంగిలించడానికి చేసిన ప్రయత్నాలను కులాల వర్గాలకతీతంగా ముఖ్యంగా యాదవులుఈ రోజు ఉట్లు కొట్టే కార్యక్రమం పండుగ వాతావరణం గా, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం 17వ డివిజన్ టీచర్స్ కాలనీ,ప్రకాష్ నగర్, చింతకాని మండలం కొదుమూరు, వైరా మండల అష్ణ గుర్తి గ్రామాల్లో జరిగిన కృష్ణాష్టమి ఉత్సవాలలో డిసిసిబి డైరెక్టర్, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాగనబోయిన రాజారాం లు పాల్గొని యాదవ యువకులను ప్రోత్సహిస్తూ, ఉట్టి తాడును గుంజడం, పోయడం లాంటి సంబరాలు జరిపారు. అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ మూగజీవాలను కంటికి రెప్పలా కాపాడుతూ, గోవులను సంరక్షిస్తూ అమాయకంగా జీవించే యాదవుల వంశంలో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు దశావతారం లో భాగంగా గోవులను ఇష్టపడే గోవిందునిగా, దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించే శ్రీకృష్ణ పరమాత్మునిగా పరిపూర్ణమైన భగవంతుడిగా అవతరించిన మన యాదవ కులం ఎంతో పవిత్రమైనదని పురాణాలు చరిత్రలు చెబుతున్నాయి. ఇప్పటివరకు తిరుపతి వెంకటేశ్వర స్వామి నికూడా ప్రతిరోజు మొట్టమొదటి దర్శనం మన యాదవులకు మాత్రమే ఉ ండడం మన అదృష్టంగా భావిస్తున్నాను. మహాభారత యుద్ధంలో శ్రీకృష్ణుడు బోధించిన గీతోపదేశం యుగాలు మారినా తరాలు మారినా ప్రపంచవ్యాప్తంగా ధర్మానికి దిక్సూచిగా నిలబడిందని, అలాంటి మహాగ్రంధమును ప్రతి ఒక్కరి ఇంటిలో ఉంచుకోవాలని, ఈ కార్యక్రమం జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.



గతంలో కాటమరాజు ప్రతాపరుద్రుడు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి యాదవులంతా రాజ్యాలను పాలించారని, వారి కాలంలో ప్రజలు సుఖశాంతులతో జీవించారని చరిత్రలు చెబుతున్నాయి. అందుకే మన యాదవులంతా ఐక్యంగా ఉంటే గతంలో కోల్పోయిన వైభవాన్ని ఉత్తర భారత దేశంలో లాగా మనం కూడా ఇక్కడ సాధించ వచ్చని పిలుపునిచ్చారు., ఈ ఉత్సవ కార్యక్రమంలో నాగన్న బోయిన నాగరాజు, కొమ్ము శ్రీశైలం, కొమ్మ మల్లయ్య, మట్టపల్లి వెంకన్న, కొమ్ము శ్రీను, అవిరేని శ్రీను, వీరబోయిన సైదులు, అఖిలభారత యాదవ మహాసభ నాయకులు, కార్యకర్తలు, వృద్ధులు బాలురు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సాగు నీటి సంరక్షణ... పర్యావరణ పరిరక్షణ... అహ్లాదకర వాతావరణం

## ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి చొరవతో పల్లె చెరువులకు కొత్త కళ

## వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ ఎయిర్ జిమ్‌లు, చిల్డ్రన్ పార్కులతో కొత్త రూపు

## సెప్టెంబర్ నెలాఖరుకల్లా పనులు పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం









అమరావతి:నిర్భయవార్త ప్రతినిధి :సాగు నీటి వనరుల సంరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నుంచి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల వరకు సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధిపై లక్ష్యంగా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉప ముఖ్యమంత్రివర్యుల చొరవకు 'ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన' పథకం తోడవడంతో రాష్ట్రవ్యాప్తంగా మంచినీటి చెరువులు, సరస్సుల పునరుజ్జీవనానికి కొత్త ఊపు వచ్చింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారి దార్శనికత, అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతతో చెరువులకు కొత్త జీవం పోయడమే కాకుండా, వాటిని మరింత సమర్థవంతమైన సాగునీటి వనరులుగా తీర్చిదిద్దే దిశగా విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. చెరువుల ఆధునీకరణ ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటం, సాగునీటి సామర్థ్యాన్ని బలోపేతం చేయడంతోపాటు గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన, ఆహ్లాదకరమైన జీవన వాతావరణాన్ని అందించాలన్న సమగ్ర లక్ష్యంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయి.లి 105 చెరువులు... రూ. 50 కోట్ల అంచనా వ్యయంతో పనులురాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం మొత్తం రూ.50 కోట్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 26 చెరువులను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. అనంతపురం, పల్నాడు, శ్రీ సత్యసాయి, చిత్తూరు, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో ఇప్పటికే చెరువుల అభివృద్ధి పూర్తయ్యి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో శరవేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా పనులను చేపడుతున్నారు. ఈ కార్యక్రమం పూర్తయితే చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతోపాటు సాగు నీటి వనరులు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే భూగర్భ జలాల వృద్ధికి తోడ్పడనున్నాయి. చెరువులకు కొత్త రూపు.. ప్రజలకు కొత్త సౌకర్యాలుచెరువుల ఆధునీకరణ ప్రక్రియలో భాగంగా చెరువు గట్ల బలోపేతం, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు, ప్రవేశ ద్వారాల నిర్మాణం, సోలార్ లైట్ల ఏర్పాటు, సిట్టింగ్ బెంచ్‌ల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్కుల ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఓపెన్ ఎయిర్ జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు చెరువుల సుందరీకరణ పనులకు ప్రాధాన్యం ఇస్తూ, వాటిని ప్రజల విశ్రాంతి, ఆరోగ్యం, వినోదానికి అనువైన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గం పరిధిలోని వెదుళ్ల చెరువు, కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పండూరు చెరువు, గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు, అనంతపురం జిల్లాలో గుడిశెలపల్లి చెరువు, నెల్లూరు జిల్లాలోని వింజమూరు, శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం తదితర చెరువులు పూర్తి స్థాయి అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. సాగు నీటితోపాటు భూగర్భ జలాలకు బలంఈ పనుల ద్వారా చెరువులు కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే పరిమితం కాకుండా బహుళ ప్రయోజన కేంద్రాలుగా రూపుదిద్దుకోనున్నాయి. చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరగడం వల్ల సాగునీటి వనరులు బలోపేతం కావడంతో పాటు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలు పెరిగే అవకాశం ఉంది. దీంతో రైతులకు సాగునీటి పరంగా ప్రయోజనం చేకూరడంతో పాటు గ్రామీణ ప్రజలకు దీర్ఘకాలికంగా మెరుగైన ఫలితాలు అందనున్నాయి. పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ కార్యక్రమం దోహదపడనుంది.నాణ్యతపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక దృష్టిఅభివృద్ధి పనుల వేగంతో పాటు వాటి నాణ్యతపై కూడా ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, ప్రతి పని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్నాయో లేదో పరిశీలిస్తున్నారు. పనులను సెప్టెంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి పనుల్లో వేగం, నాణ్యత రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి, రాష్ట్రంలో అమలుకు సహకరిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారికి, సహాయ మంత్రి శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.సాగు నీరు, పర్యావరణం, గ్రామీణ మౌలిక సదుపాయాలు, ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు వంటి అన్ని అంశాలను సమన్వయం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి శ్రీ పవన్ కళ్యాణ్ గారి దార్శనికత ఈ చెరువుల ఆధునీకరణ కార్యక్రమంలో ప్రతిబింబిస్తోంది.

# సింగరేణి గ్రామంలో కన్నుల పండగ కృష్ణాష్టమి వేడుకలు



కారేపల్లి సెప్టెంబర్ 04 నిర్భయవార్త రిపోర్టర్. ఖమ్మం జిల్లా, సింగరేణి గ్రామంలో శ్రీకృష్ణుడి జన్మదినవైన కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో కనుల పండగ కృష్ణాష్టమి వేడుకలలు నిర్వహించారు. శ్రీకృష్ణుడి జీవితం, భగవద్గీత బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ధర్మం, సత్యం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు, స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉట్టి కొట్టే కార్యక్రమాలు తదితరాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించనున్నారు. పలు ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని ప్రజలంతా ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాలతో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.0

## ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్ల గురించి చర్చించాలి తరపున మాట్లాడాలి.

**ఆంధ్రప్రదేశ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగు జేఏసీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాచర్ల బుజ్జి.**



అమరావతి, నిర్భయవార్త ప్రతినిధి :.ముందుగా మీ అందరి కృషి వల్ల ఐదో తేదీన ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘ నాయకులను చర్చలకు పిలవడం చాలా ఆనందదాయక విషయం ఈ విషయంలో ముఖ్యమంత్రి కీ ధన్యవాదములు తెలుపుతున్నాము ఔట్సోర్సింగ్ ఉద్యోగ నాయకుల సమస్యలను మీ దృష్టిలో పెట్టుచున్నాము ఆయా ఉద్యోగ సంఘాల నాయకుల్లారా రేపు ముఖ్యమంత్రి తో జరిగే ఉద్యోగ సంఘాల భేటీలో ముఖ్యంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అతి తక్కువ వేతనముతో అనగా 13 వేల రూపాయలతో పని చేస్తున్నారు వారికి ఎటువంటి సంక్షేమ పథకాలు, ఉద్యోగ భద్రత,క్యాడర్ లేదని మాచర్ల బుజ్జి ప్రకటనలో తెలియజేశారు మీతో పాటు పనిచేస్తున్న తోటి ఉద్యోగులు మీతో పాటు సమానంగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కూడా గుర్తించి, సంక్షేమ పథకాలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, అదే విధంగా గతంలో ముఖ్యమంత్రి కార్పొరేషన్ ఉద్యోగులకు 62 సంవత్సరాలు రిటైర్మెంట్ వయసు పెంచి ఉన్నారు అది మీ అందరి ప్రోత్సాహం వల్ల వచ్చి ఉన్నది అదే విధంగా ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న లక్ష మంది ఉద్యోగులకు మరియు వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు వచ్చే విధంగా మీ వంతుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలును కూడా మీ దృష్టిలో పెట్టుకొని ఈ రోజున పెరిగిన రేట్లు అనగా పెట్రోల్, డీజిల్,కూరగాయలు, బియ్యం వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ లో 19 సంవత్సరాల నుండి పనిచేస్తున్న 15 వేల రూపాయలు శాలరీ ఇస్తున్నారు కొత్తవారికి కూడా అదే శాలరీ ఇస్తున్నారు అయ్యా ఉద్యోగ సంఘ నాయకులారా రేపు జరగబోయే మీటింగ్లో 19 సంవత్సరాల నుంచి పని చేస్తున్న మా సీనియార్టీని గుర్తించి మాకు కూడా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చే డిమాండ్ ను ముఖ్యమంత్రి ముందు ఉంచుతారని సంక్షేమ పథకాలు వచ్చే విధంగా ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రెగ్యులర్ చేసే విధంగా మీ వంతుగా ప్రయత్నం చేస్తారని మీ అందరికీ మనస్ఫూర్తిగా మా యొక్క డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతారని ఆంధ్రప్రదేశ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ మాచర్ల బుజ్జి మీద ఉద్యోగ సంఘాల నాయకులకు ఒక ప్రకటనలో తెలియజే శారు.

## 43 వ డివిజన్లో వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.చెవుల ఆంజనేయులు ఆధ్వర్యంలో అన్న ప్రసాదాన్నిప్రారంభించిన .మాజీ మంత్రి వెల్లంపల్లి





ఎన్టీఆర్ జిల్లా నిర్భయవార్త ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 43 డివిజన్. ఊర్మిళా నగర్ లోని కృష్ణాష్టమి సందర్భంగా .శ్రీకృష్ణా సేవా సమితి 17 వ వార్షికోత్సవగాశ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా .మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు పాల్గొని కృష్ణాష్టమి రోజున శ్రీకృష్ణుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.శ్రీకృష్ణుడు భగవత్ గీతాసారాంశాన్ని అందరూఅవలంభించాలని అప్పుడే మానవజాతి మనుగడ సన్మార్గంలో నడుస్తుందనిప్రజలందరూ భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనాలని. మాజీ మంత్రి వెల్లంపల్లి అన్నారు...చెవుల ఆంజనేయులు మాట్లాడుతూ నేను అనేకసంవత్సరాలుగా.అన్న ప్రసాదం వితరణ చేస్తున్న లక్ష్మి వెంకటేశ్వర ఏజన్సీస్ పేరుతో, ప్రతి ఏడాది తనకు ఆ భగవంతుడు ఈ అవకాశం కల్పించడం తన అదృష్టం భావిస్తున్నానన్నారు. అయన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 4 వేల మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వెల్లంపల్లిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు. శ్రీ కృష్ణా సేవా సమితి అధ్యక్షులు మల్లెబోయిన కొండలరావు,కార్యదర్శి చెల్లగడ్ల దుర్గారావు, ఉపాధ్యక్షులు తాటి శ్రీకాంత్, చెన్నుబోయిన ప్రసాద్, ఎమ్ మురళి, తదితరులు ఈ వేడుకలకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కృష్ణాష్టమి రోజున కృష్ణుడు ఆశీస్సులు పొందారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని.



కనిగిరి, నిర్భయవార్త ప్రతినిధి : ,కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో వెలసి ఉన్న ఆవుదేవర, శ్రీకృష్ణ దేవస్థానంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని శ్రీకృష్ణ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ సంపూర్ణావతారమైన శ్రీకృష్ణుడు ఆవిర్భవించిన పవిత్రమైన రోజు అని, భూమిపై దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం మరియు ధర్మాన్ని నిలబెట్టడానికి శ్రీకృష్ణుడు శ్రావణమాసంలో శుక్లపక్షం అష్టమి తిధినాడు అర్ధరాత్రి రోహిణి నక్షత్రంలో జన్మించాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు మాజీ ఏఎంసి దారపనేని, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి, దారపనేని చిన్న చెన్నయ్య, యరసింగ్ వెంకటేశ్వర్లు, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, దారపనేని రాజేంద్రప్రసాద్, మిరియం సుబ్బరాయుడు, తిరివీధి చంద్రశేఖర్, కల్లూరి సురేష్ చౌదరి, మల్లే రాహుల్ యాదవ్,యరశింగ్ రాయుడు, మానం కొండలరావులను దుశ్శాలవలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల కొండయ్య (పెద్దాయన) చెనికల వారి బ్రదర్స్, మానం వారి బ్రదర్స్, దేవస్థాన నిర్వహణ కమిటీ సభ్యులు,

# చిత్రసీమ

## బ్రాంజ్ గ్లామర్‌లో అనన్య మెరుపులు

బాలీవుడ్ నటి అనన్య పాండే తాజాగా పంచుకున్న గ్లామరస్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముంబైలో జరిగిన లగ్జరీ బ్రాండ్ కార్యక్రమంలో బ్రాంజ్ రంగు గౌన్‌లో రాయల్ లుక్‌తో ఆకట్టుకున్నారు. 'పియాజె' ప్రమోషన్స్ కోసం రాహుల్ మిశ్రా రూపొందించిన 'దేవి' కలెక్షన్‌కు చెందిన ఫ్లోర్ లెంగ్త్ కౌచర్ గౌన్‌ను ధరించారు. డీప్ వీ-నెక్, నడుము వద్ద ప్రత్యేక నాట్ డిజైన్, ప్లీటింగ్, ఆర్టిస్టిక్ డ్రేపింగ్‌తో ఈ డ్రెస్ ఆమె గ్లామర్‌ను మరింత హైలైట్ చేసింది. స్టైలిస్ట్ ప్రియాంక కపాడియా బదానీ రూపొందించిన ఈ లుక్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.





## గోల్డెన్ గ్లామర్‌లో మెరిసిన అనుపమ

నటి అనుపమ పరమేశ్వరన్ గోల్డెన్ లుక్‌లో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. బంగారు రంగు చీరకు ఎంబ్రాయిడరీ బ్లౌజ్‌ను జత చేసి ట్రెడిషనల్–మోడ్రన్ ఫ్యూజన్ స్టైల్‌లో మెరిశారు. కర్లీ హెయిర్, సింపుల్ ఆభరణాలు, సహజమైన మేకప్ ఆమె అందాన్ని మరింత ఇనుమడింపజేశాయి. భారీ ఆభరణాలు, అతిగా మేకప్‌కు దూరంగా సహజమైన అందానికే ప్రాధాన్యం ఇచ్చిన ఈ లుక్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది.




## నందితా శ్వేత ట్రెడిషనల్ మ్యాజిక్

**పింక్-బ్రౌన్ చీరలో నందితా అందాలు**
**వింటేజ్ స్టైల్‌తో ఆకట్టుకున్న హీరోయిన్**

తెలుగు, తమిళ చిత్రాల నటి నందితా శ్వేత వింటేజ్ లుక్‌లో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. పింక్, బ్రౌన్ కాంబినేషన్ చీరతో పాటు సంప్రదాయ నగలు, ఎర్రని పూల అలంకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జడను ముందుకు వేసుకుని మెట్లపై కూర్చొని ఇచ్చిన పోజులు ఫొటోలకు వింటేజ్ ఫీల్‌ను తీసుకొచ్చాయి. సింపుల్ మేకప్, హావభావాలతో సహజమైన అందాన్ని చాటుతూ సోషల్ మీడియాలో ప్రశంసలు అందుకుంటున్నారు.

## రాయల్ లుక్‌లో రచ్చ చేస్తున్న నభా

'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న నటి నభా నటేష్ తాజా ఫొటోషూట్‌తో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. రస్ట్ ఆరెంజ్ బ్లౌజ్‌కు ఎంబ్రాయిడరీ వర్క్‌తో కూడిన డ్రేప్డ్ శారీని జత చేసి రాయల్ లుక్‌లో మెరిశారు. బ్లాక్ పోల్కా-డాట్ అవుట్‌ఫిట్, భారీ బంగారు ఆభరణాలు ఆమె అందాన్ని మరింత హైలైట్ చేశాయి. క్లాసిక్ మేకప్, ప్రశాంతమైన హావభావాలతో కెమెరాకు ఇచ్చిన పోజులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫ్యాషన్ డిజైనర్ నిహా వర్మ స్టైలింగ్ చేసిన ఈ లుక్‌లో నభా ఎలిగెన్స్‌తో మెరిసిపోగా, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197